విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

పల్లెవెలుగు బస్సును ఢీ కొట్టిన టిప్పర్ లారీ

- బస్సు డ్రైవర్ తో సహా ఐదుగురికి స్వల్ప గాయాలు
- టిప్పర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : అతివేగంగా వస్తున్న టిప్పర్ లారీ పల్లెవెలుగు ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ క్రమంలో బస్సులో డ్రైవర్ తో సహా ఆరుగురికి స్వల్ప గాయాలు కాగా టిప్పర్ డ్రైవర్ కు కాలు విరిగింది. ముదినేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంటుమిల్లి నుండి గుడివాడకు వస్తున్న ఆర్టీసీ బస్సును గుడివాడ నుండి ముదినేపల్లి వైపు వెళుతున్న టిప్పర్ చినపాలపర్రు జాతీయ రహదారిపై ఎదురుగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో టిప్పర్ డ్రైవర్ ఎ. మహేంద్ర కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ముదినేపల్లి ఎస్సై షణ్ముఖసాయి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని 108 వాహనంలో గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆర్టీసీ డ్రైవర్ కెవెస్ నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తంగా ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు పేర్కొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో టీవీల చోరీ

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ఈడి టీవీలు చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11వ తేదీన సిబ్బంది విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిపోయారు. శని, ఆదివారం సెలవులు కావడంతో సోమవారం యథావిధిగా విధులకు వచ్చారు. ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలు వెనుక వైపు ద్వారం అద్దాలు పగలగొట్టి ఉండడంతో సిబ్బంది షాక్‌కు గురయ్యారు .తాళం తీసి తెరిచి చూడగా రూ. 1 లక్ష10వేల విలువైన 2 ఎల్ఈడి టీవీలు చోరీకి గురైనట్లు సిబ్బంది కనుగొన్నారు. కార్యాలయ పర్యవేక్షకులు డి. బేబి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణ ఎస్ ఐ జి వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే స్టేషన్ లో అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - పాలకొల్లు : దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జి. జాన్ ప్రసాద్ నర్సాపురం, పాలకొల్లు రైల్వే స్టేషన్లను శనివారం విస్తృతంగా తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు. యూటీఎస్ యాప్ ద్వారా టికెట్ కొనుగోలు వాటాను పెంచాలని పీసీసీఎం అధికా రులకు సూచించారు. టీటీఈ రెస్ట్ రూమ్, బుకింగ్ ఆఫీస్, సర్క్యులేటింగ్ ఏరియా, క్యాటరింగ్ స్టాల్స్, పార్శిల్ ఆఫీసులను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీలో విజయవాడ ఏసిఎం వి. రవివర్మ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ జన రంజక పాలన

విశాలాంధ్ర- జీలుగుమిల్లి: ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శనివారం దర్భగూడెం పంచాయతీ పరిధిలో తపిసే వారి గూడెం, పాతసేమల వారి గూడెం, పందు వారి గూడెం గ్రామాలలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పథకాలు అందజేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. గ్రామంలో పైప్ లైన్ ద్వారా మంచినీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినయ్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గూడవల్లి శ్రీనివాసరావు, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్స పోచమ్మ, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాసరెడ్డి, కొల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైపు లీకేజీలు

విశాలాంధ్ర - లింగపాలెం : మండల కేంద్రమైన లింగపాలెంలో మంచినీరు సరఫరా చేసే పైపులైన్లు లీక్ అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవ టంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో మండల రెవెన్యూ కార్యాలయం ముందు పైపులైను ఎన్నో రోజులుగా లీక్ అవుతున్నా వీటిని సరిచేయడంలేదు. దీనివలన మురికినీరు సరఫరా అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాల సమీపంలో, ప్రధాన కూడళ్లల్లో ఈ పరిస్థితి ఉన్నప్పటికీ పంచాయతీ వారు స్పందించడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యం అధికారులు తిరిగే ఈ ప్రాంతాలో ఈ లీకేజీలను చూసి పట్టించు కోకపోవ టంపై అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

దిశా యాప్ మహిళలకు రక్షణ కవచం

విశాలాంధ్ర-ఉంగుటూరు: దిశ యాప్ మహిళ లకు రక్షణ కవచమని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీ లక్ష్మీ సుబ్బారావు అన్నారు. శనివారం ఉంగుటూరు శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించి, దిశా యాప్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఎంపీటీసీ డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, గ్రంథాలయం పాలకులు గంగాధర్ రావు, చదువుల సంఘం అధ్యక్షులు ఉయ్యూరి సతీష్, మాజీ సర్పంచ్ పెనుగొండ సూర్యచంద్ర రావు, ముప్పన సత్యనారాయణ, చల్లా సూరి, రావిపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : దిశ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్ఐ వై.పద్మజ అన్నారు. 55వ గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకొని ముదినే పల్లి శాఖా గ్రంథాలయంలో దిశ యాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా అనుచితంగా మీపై ప్రవర్తించిన , లైంగిక వేధింపులకు పాల్పడిన , ఫోన్లో చాటింగులు అసభ్యకరంగా పాల్పడిన , వెంటనే స్థానిక పోలీసులను ఆశ్రయించడానికి దిశ యాప్ ఎంతో ప్రయోజనంగా ఉంటుందన్నారు. అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలోఇండో సాక్సన్, లిటిల్ ఫ్లవర్, జడ్పీ ఉన్నత పాఠశాల, వికాస్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకురాలు ఎం. శ్రీదేవి, దిశ కానిస్టేబుల్ ఎల్.స్వప్న , సచివాలయ మహిళా పోలీస్ విజయ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SATYA TEJASWI PERI W/o ORUGANTI VSUBRAHMANYA RAGHAVENDRA VARAPRASAD, R/o D.No.5-51/1, Dondapadu, Sanivarapupeta, Eluru, West Godavari District, PIN: 534003, Andhra Pradesh, INDIA. The correct full name of my mother is i.e. **LAKSHMI SODEMMA PERI** which was mentioned in her voter identity card, PAN card and the aadhar card but her name is mistakenly mentioned in my passport as LAKSHMI PERI, hence the above mentioned names belongs to my mother. My mother correct name is **LAKSHMI SODEMMA PERI** for all purpose in future. Vide aff dt 19-11-2022 No:10AB 950378.

CHANGE OF NAME

I LAKSHMI SODEMMA PERI, W/o VENKATA RAMANA PERI, R/o D.No.4-20, Dondapadu, Sanivarapu Peta, Eluru, West Godavari district, PIN 534003, Andhra Pradesh, INDIA. My correct full name is i.e. **LAKSHMI SODEMMA PERI** which was mentioned in my voter identity card, PAN card and the aadhar card but my name is mistakenly mentioned in my daughter Passport as LAKSHMI PERI, hence the above mentioned names belongs to me. My correct name is **LAKSHMI SODEMMA PERI** for all purpose in future. Vide aff dt 19-11-2022 No:10AB 950379.

నాణ్యతతో ప్రభుత్వ భవన నిర్మాణాలు

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర- ఏలూరు: జిల్లాలో ప్రభుత్వ శాఖలచే చేపడుతున్న నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు మందిరంలో శనివారం వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ ప్రసక్తే లేదన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలంటే ఇంజనీరింగ్ అధికారులు తప్పనిసరిగా పనులను తనిఖీ చేసి, పర్యవేక్షించాల్సిందేనన్నారు. జల్ జీవన్ మిషన్, నాడు-నేడు, జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఎన్నో నిర్మాణాలు జరుగుతున్నాయని, అవి పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలతో ఉండేలా సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు వారం, వారం పనులను తనిఖీ చేసి, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. మనబడి - నాడు-నేడు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల పర్యవేక్షణ బాధ్యత పాఠశాల తల్లితండ్రుల కమిటీలపైనే కాకుండా ఇంజనీరింగ్ శాఖల అధికారులు కూడా చూడాలన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, పంచాయత్ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ట్రాన్స్కో సూపరింటెండింగ్ ఇంజనీర్లు ఎస్. ఈ ఎం. వి. రమణమూర్తి, ఎస్ఈ శ్యాంబాబు, ఆర్.ఎస్.ఆర్. సురేష్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి, ప్రభృతులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర -భీమవరం: స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఇదే సందర్భంలో సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. చినరంగనిపాలెం ముత్రాసుదిబ్బలో నూతనంగా ఏర్పడిన సీపీఐ శాఖా సమావేశం ముత్రాసు ఏరయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చినరంగనిపాలెం, ముత్రాసులదిబ్బ, బందరుపుంత, నెహ్రూ నగర్, భగత్ సింగ్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్ తదితర కాలనీల్లో పేదలకు నివేశన స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐదేనన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి అధికారులను నిలదీయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పునరం కితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకల రాము,వై.వి.ఆనంద్, పాలా త్రిమూర్తులు, ముత్రాసు రెడ్డి, ముత్రాసుల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు తణుకులో సీపీఐ జిల్లా కార్యవర్గ, సమితి సమావేశం

విశాలాంధ్ర - తణుకు : తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో సీపీఐ ప.గో.జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 20వతేదీ ఆదివారం గం. 10లకు, జిల్లా సమితి సమావేశం, గం.11.30లకు జరుగుతుందని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశాలకు జిల్లాకు నూతనంగా ఇన్ ఛార్జిగా నియమితులైన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర,జాతీయ మహాసభ సభల నిర్ణయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ, కార్మిక సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. సభ్యులందరూ సమావేశానికి సకాలంలో విధిగా హాజరవ్వాలని కోరారు.

కేరళలో బస్సు ప్రమాదం పై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

విశాలాంధ్ర - ఏలూరు : కేరళ రాష్ట్రం పత్తనంథిట్ట వద్ద ఏలూరుకు చెందిన అయ్యప్ప భక్తుల బస్సు ప్రమాద సంఘటనపై సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అవసరమైన తక్షణ చర్యలు చేపట్టారు. పత్తనంథిట్ట జిల్లా కలెక్టర్, ఎస్‌పి లతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడి సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అన్ని రకాల సహాయచర్యలు తీసుకున్నట్లు కేరళ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా నుంచి ఈ నెల 15వ తేదీన 2 బస్సుల్లో 80 మంది అయ్యప్ప భక్తులు వెళ్లారని తెలిపారు. అయ్యప్ప దర్శనం అనంతరం తిరుగుప్రయాణంలో శనివారం ఉదయం గం.8.30లకు కొండ దిగే సమయంలో ఒక బస్సు ప్రమాదం జరిగిందన్నారు. బస్సులో ఉన్న ప్రయాణికుల్లో 18 మందికి గాయాలు కాగా 4 గురు అయ్యప్ప భక్తులకు తీవ్రగాయాలు అయినందున వారిని మెరుగైన చికిత్స కోసం పత్తనంథిట్ట ఆసుపత్రికి కొట్టాయం వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారన్నారు. మిగిలిన 14 మందికి స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారన్నారు.

ఇళ్ళ నిర్మాణంపై అవగాహన

విశాలాంధ్ర - లింగపాలెం : ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళను నిర్మించుకోవటంలో లబ్దిదారులు అవగాహనతో ముందుకు రావాలని అయ్యపరాజుగూడెంలో జరిగిన అవగాహన సదస్సులో మండల స్థాయి అధికారులు కోరారు. లబ్దిదారులకు అవగా హన కల్పించే కార్యక్రమాన్ని ఈ గ్రామంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురళీ కృష్ణ, గృహ నిర్మాణ శాఖ ఎఇ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ ఆశీర్వాదం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వీరాంజనేయులు, ట్రాన్స్‌కో ఎఇ అయన్, తదితర అధికారులు పాల్గొన్నారు. మండలంలో ప్రభుత్వ గృహాలను నిర్మించటంలో మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా చేయాలనే సంకల్పంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం చేసుకునేందుకు నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రహదారుల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడా లబ్దిదారులకు ఇబ్బంది లేకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మండలంలో పలు గ్రామాల్లో జగనన్న ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ గ్రామంలో వీటి నిర్మాణంలో లబ్దిదారులు ముందుకు రావాలని కోరారు.

ఎండలో విలవిల

అనుమతులు లేకుండా ప్రైవేటు కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఎండలో విద్యార్థులు విలవిల్లాడారు. ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాల జరుగుతుండగా ప్రైవేట్ కార్యక్రమం నిర్వహణ స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. విద్యార్థి వికాస సమితి, అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) మిషన్ వారి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థినిలు హాజరయ్యారు. విద్యార్థినిలు ఎండలో నేలపైన కూర్చోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల జరిగే సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించడంతో పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆటంకం ఎదురైంది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్షతగాత్రుల కుటుంబాలకు అబ్బయ్య చౌదరి పరామర్శ

విశాలాంధ్ర- ఏలూరు : అయ్యప్ప దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదానికి గురైన అయ్యప్ప భక్తుల కుటుంబాలు, బంధువులను శనివారం దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి పరామర్శించారు. వీరితోపాటు ఏలూరు ఆర్డీఓ కె. పెంచల కిషోర్, తహశీల్దారు బి. సోమశేఖర్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఏలురు రూరల్ మాదేపల్లిలోని క్షతగాత్రుల కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా అండగా నిలిచి క్షేమంగా వారంతా ఏలూరు వచ్చేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత సమాచారం ప్రకారం అందరూ క్షేమంగానే ఉన్నారని వీరి అందరిని ఏలూరుకు తీసుకువచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట ఏలూరు ఆర్డీఓ కె. పెంచల కిషోర్, తహశీల్దారు బి. సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - పెంటపాడు : రైతుల వద్ద నుండి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం, వలంటీర్ ద్వారా కాకుండా నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు బండారు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామంలో పలుచోట్ల ఆరబెడుతున్న ధాన్యాన్ని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఆరో తేదీ నుండి ధాన్యాన్ని సేకరిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటివరకు 10శాతం ధాన్యాన్ని కూడా రైతుల వద్దనుండి కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఇబ్బందులు, రైస్ మిల్లర్ల దగ్గర కష్టాలు, చూసి రైతులు ధాన్యాన్ని ఎందుకు పండించామా అని ఆవేదన చెందుతున్నారని అన్నారు. నేడు రైతులు పడుతున్న ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రైతుల సమస్య పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు బంగారు రామారావు, కాకి చంద్రశేఖర, నెక్కల వెంకన్న, నక్కల అప్పారావు తదితర రైతులు ఉన్నారు.

21న పామాయిల్ రైతుల సమావేశం

విశాలాంధ్ర - చింతలపూడి : పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం కోసం ఈ నెల 21న సీపీఐ చింతలపూడి కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపి రైతు సంఘం చింతలపూడి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే కాలేషా, దొంతా కృష్ణ తెలిపారు. శనివారం స్థానిక సీపీఐ పట్టణ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాన్ని మండలంలో ఉన్న రైతు లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, ఓడిత్య హోలియా, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల మహాసభలను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - చింతలపూడి : ఈనెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్న అఖిలభారత భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) 7వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరావు, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శనివారం ఏలూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం చేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బండి వెంకటేశ్వరరావు, కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలం చెందిందని విమర్శించారు. కరోనా కష్టకాలంలో భవన నిర్మాణ కార్మికులు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేశారని అన్నారు. తక్షణం భవన నిర్మాణ కార్మికుల బోర్డు నుంచి కార్మికులకు రావాల్సిన అన్ని రకాల సంక్షేమ పథకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తుర్లపాటి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంకిపాటి బుచ్చిబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోడె వెంకటరావు, శ్రీను, ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మికుల సత్తా చూపాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : సమస్యల పరిష్కారం కోసం భవననిర్మాణ కార్మికులు తమసత్తా చూపాల్సిన సమయం వచ్చిందని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. భవననిర్మాణ కార్మికసంఘాల సమాఖ్య జాతీయ 7 వ మహాసభల ప్రచారం తాడేపల్లి గూడెంలో శనివారం 6రోజు కూడా కొనసాగింది. స్థానికహౌసింగ్ బోర్డులో మూడుమకాములకు చెందిన భవననిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. భవననిర్మాణ కార్మికులసంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణ రావు మాట్లాడుతూ ఎన్నిసార్లు విన్నవించినా రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్ళుగా భవననిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయలేదని,ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు తమసత్తా చూపాల్సిన అవసరం వచ్చిందని అన్నారు.రాజమండ్రిలో జరగనున్న భవననిర్మాణ కార్మికసంఘాల సమాఖ్య జాతీయ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐటియుసి ఏరియాకార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం భవననిర్మాణ కార్మికులు సంఘటితం కావాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు, ఏరియాకమిటీ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, కోశాధికారి కాకర్ల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లా శ్రీనివాస్, కోడె సాయి బాలాజీ, శెట్టి సింహాచలం, తోలేటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంకు పరామర్శ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : లారీ ఢీకొన్న ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పో యిన ఏఎన్ఎం పూలపల్లి దుర్గాప్రశాంతిని నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్ సిడి) రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ఆర్ బి ఎస్ కె. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సిహెచ్ మానస పరామర్శించారు. శనివారం కొయ్యలగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏఎన్ఎం పి. దుర్గాప్రశాంతిని ఆమె పరామర్శించి ధైర్యాన్ని అందించారు. కొయ్యలగూడెం మండలం బోడిగూడెం గ్రామ సచివాలయంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ప్రశాంతి పమాదంలో లారీ చక్రాలు తన రెండు కాళ్లమీదుగా వెళ్లడంతో కాళ్లు రెండూ నుజ్జు అయ్యాయి. రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతినడంతో వాటిని వైద్యుల సలహామేరకు స్థానిక ఆసుపత్రిలో సర్జరీచేసి తొలగించారు. దీంతో కాళ్లు కోల్పోయిన తనకు ఉద్యోగం తొలగిస్తారనే ఆందోళనతో ఉన్న ప్రశాంతికి ఎన్ సిడి ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ సిహెచ్ మానస ధైర్యానిస్తూ కృత్రిమ కాళ్లు అమర్చడం జరుగుతుందని ఉద్యోగం కోల్పోయే పరిస్థితి లేదని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయం కల్పించేందుకు సహకరిస్తానన్నారు.

సారా రహిత జిల్లాగా కృషి చేయాలి

జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ

విశాలాంధ్ర - ఏలూరు క్రైమ్ : జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలని ఏలూరు జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్ఇబిలో పని చేస్తున్న ఏలూరు,జంగారెడ్డి గూడెం, చింతలపూడి, పోలవరం, కైకలూరు, నూజివీడు సిఐ లు, ఎస్.ఇ.బి సిఐ ప్రసాద్ కుమార్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నాటు సారా తయారీ, విక్రయాలు చేసే వారిపై నమోదు చేసిన కేసులు, దర్యాప్తు వివరాలను, ముద్దాయిల అరెస్ట్ చేయవలసిన వివరాలు, కోర్ట్ లలో ముద్దాయి లకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో నాటు సారాయి తయారు చేసే గ్రామాలలో అధికారులు తరుచుగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి, ఇన్‌చార్జి ఎస్ ఇ బి అదనపు ఎస్ పి కె.చక్రవర్తి,ఎస్ఇబి పర్యవేక్షకులు అరుణ కుమారి, సహాయ పర్యవేక్షకులు అమర బాబు, స్టేషన్ అధికారి శ్రీనివాసరెడ్డి, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సిఐ ధనరాజు, జిల్లాలో పని చేస్తున్న ఎస్.ఇ.బి సిఐలు, అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గ్రంధిని కలిసిన డీఎస్పీ

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డివిజన్ డిఎస్పి బి.శ్రీనాథ్ శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. డీఎస్పి వెంట ఒకటో పట్టణ సిఐ అడబాల శ్రీనివాస్ ఉన్నారు.

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు ప్రతి నెల నిర్వహించు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ట్రాఫిక్ పై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుకు ఎడమవైపు మాత్రమే నడవాలని, లైసెన్స్ లేకుండా బాల బాలికలు ద్విచక్ర వాహనాలు నడపరాదని పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. రామకృష్ణారావు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, సెల్ ఫోన్ డ్రైవింగ్, అధిక వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వలన జరుగుతున్నటువంటి ప్రాణ నష్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పోతురాజు, రమణ, దుర్గారావు, షాజహాన్ శ్రీచైతన్య విద్యాసంస్థల రీజనల్ ఇన్‌చార్జి సుంకర పార్థసారథి, కోఆర్డినేటర్ ఉదయ భాస్కర్, ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, డీన్ మురళి, ఇన్‌చార్జి సత్యనారాయణ, ఉపాధ్యాయులు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు రంగవల్లి పోటీలు

విశాలాంధ్ర - కలిదిండి : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని లకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. శనివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 6వ రోజున రంగవల్లి పోటీలు ఏర్పాటు చేయగా 70 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థునిలు పోటీలలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా తహసీల్దార్ తేజోమణి,సర్పంచి మసి ముక్కు. మారుతీ ప్రసన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పడమటిపాలెం సర్పంచి సాన మీనా సరస్వతి, ఎం. వెంకటేశ్వరరావు, జి.నరసయ్య, ఉపాధ్యాయులు ఎంఎస్ స్వామి, జి. పాండురంగారావు తోట స్వాతి తదితరులు పాల్గొన్నారు.

22న జాబ్‌మేళా

విశాలాంధ్ర -భీమవరం: ఏ.పి.నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 22వ తేదీ మంగళవారం తమ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కొన్ని సంస్థల్లో వెబ్ డెవలపర్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంపిక జరుగుతుందని అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8688594244 నెంబర్లో సంప్రదించాలని ఆమె కోరారు.

అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - తణుకు : నేటి సమాజంలో అత్యాచారం ఒక పైశాచిక దురాచారంగా అడ్డూ అదుపూ లేకుండా సాగిపోతుందని, అత్యాచారాలకులకు పాల్పడేవారిని తక్షణమే తీవ్ర శిక్షలకు గురి చేయాలని ప్రముఖ కవి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం సహాయ కార్యదర్శి వి. ఎస్. వి ప్రసాద్ అన్నారు.55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా లక్కవరం గ్రామంలో జరిగిన కవి సమ్మేళనంలో తణుకు పట్టణ కవి వి. ఎస్. వి ప్రసాద్ చదివి వినిపించిన క్విట్ రేపీజం అను శీర్షిక గల కవిత సభాసదులను విశేషంగా ఆకట్టుకుంది. సాటి కవులు ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం గ్రంథాలయాధికారి మీర్జారియాజ్, గ్రంథాలయకమిటీ సభ్యులు ఎం. లెనిన్ బాబు, పఠాన్ హాజగర్ వలి (నన్న), తెలుగుపండితులు బి. రామాంజనేయులు తదితరులు కవి ప్రసాద్ కు శాలువ కప్పి నగదు బహుమతిని అందించి ఘనంగా సత్కరించారు..

ఓటర్ల నమోదు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో అన్ని పోలింగు కేంద్రాల వద్ద కొత్త ఓటరు నమోదు కార్యక్రమం శనివారం జరిగింది. 18వ సంవత్సరాలు నిండిన యువతి యువకులు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి కొత్త ఓటర్లకు దరఖాస్తు చేసుకున్నారు. ఓటర్ల నమోదు ఫారం-6, ఓటు కార్డు తొలగింపు కొరకు ఫారం-7, నివాసం మార్పులకు ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే ఓటర్ ఐడి కార్డుకు ఆధార్ అనుసంధానం ప్రత్యేక కూడా నిర్వహించారు. ఆదివారం కూడా ఈ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను ఉంగుటూరు తహసీల్దార్ ఏవీ రమణ మండలంలో పలు గ్రామాలను పర్యవేక్షించారు.

స్వచ్ఛ భారత్ అందరి బాధ్యత

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ ప్రాముఖ్యత తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు, రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవ సందర్భంగా మండలంలోని రావిచర్ల గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా కాపా మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరుగుదొడ్డి వినియోగం, సురక్షితమైన పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలపై గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ గ్రామీలు, స్వయం సహాయ సంఘాలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, పాఠశాల విద్యార్థులు, జానపద కళాకారులు, క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

ఎస్‌డి సెయింట్ థెరిస్సా కళాశాలను సందర్శించిన భారత్ అభియాన్ కోఆర్డినేటర్

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక సిహెచ్. ఎస్.డి. సెయింట్ థెరీసా స్వయం ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 18, 19 తేదీలలో ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉన్నత భారత్ అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.పావని కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విశాఖపట్నం బివికె కళాశాల అధ్యాపకులు కె. నరసింహ మూర్తి ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో జరిగే పలు కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ ఉన్నత భారత్ అభియాన్ వాలంటీర్స్ గా విద్యార్థుల పాత్ర, వారు నిర్వర్తించాల్సిన విధులు, వారి మేధస్సును ఉపయోగించి గ్రామాల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలి, సాంకేతికాభివృద్ధి ఏ విధంగా పెంపొందింపచేయాలి సవివరంగా తెలియజేశారు. అనంతరం ఉన్నత భారత్ అభియాన్ విశ్వవిద్యాలయ కోఆర్డినేటర్ డా.బి.పావని, కె.నరసింహ మూర్తి, కళాశాల యుబిఎ అధ్యాపక బృందం, విద్యార్థినులు కళాశాల దత్తత గ్రామాలను అందలి పాఠశాలలను సందర్శించారు.

రైతు ఉపాయంతో పంట బోదె నుంచి ధాన్యం బయటకు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం వెల్లమిల్లి వద్ద పంట పొలాల నుంచి ధాన్యం రాశులు తీసుకురావడానికి పెద్ద పంట బోదే అడ్డుగా ఉంది. రైతు ఉపాయంతో ట్రక్కుతో ట్రాక్టర్లును పంట బోదెలో పెట్టి ధాన్యం రాశులను రోడ్డుపైకి శనివారం తీసుకొస్తున్నారు. అరుగాలం పండించడం పంట రైతు రోడ్డుపై తీసుకు రావడానికి అనేక కష్టాలు పడుతున్నారు. దానికి తోడు గోనే సంచుల కొరతతో రైతు నానా ఇబ్బందులు పడుతున్నారు.

కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు పొన్నం బుజ్జి తోటలో శనివారం కార్తీక వనభోజనాల కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఉసిరి చెట్టుకి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. వనభోజనాల కార్యక్రమానికి గ్రామ సర్పంచి లక్ష్మీ సునీత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-టి.నరసాపురం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రముఖ కవి మల్లెల జయరాజు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రంథ పాలకులు ఆర్.కిషోర్ అధ్యక్షతన కవి సమ్మేళనంనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు డాక్టర్ మల్లెల జయరాజు, మరీదు నాగేశ్వరరావులు వారు రచించిన కవితలను చదివి, పద్యాలను పాడి విద్యార్థినీ విద్యార్థులకు వినిపించారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే గ్రంధాలయాలకు వెళ్ళడం అలవరచుకోవాలని తెలిపారు. పుస్తక పఠనం వలన విజ్ఞానం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పి.శ్రీనివాస్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

23న గురుకుల పాఠశాల పాత సామాగ్రి వేలం

విశాలాంధ్ర -చింతలపూడి : మండలంలోని నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 23న పాత సామాగ్రిని వేలం పాట వేయనున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పాత ఇనుము, చెక్క సామాగ్రి, అల్యూమినియం, స్టీలు, విద్యుత్ సామాగ్రి, ఆట వస్తువులు, న్యూస్ పేపర్లు, పాత పుస్తకాలు, పరీక్ష పేపర్లు, నిర్ణయించబడిన కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23 తేదీన వేలంపాట నిర్వహించనున్నామన్నారు. వేలంలో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు ఆధార్ కార్డు నకలుతో వచ్చి వేలంపాట నిబంధనలు తెలుసుకొని సంతృప్తి చెందినవారు ప్రిన్సిపల్ ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల బాలికల నాగిరెడ్డిగూడెం పేరుతో ఎస్‌బిఐ చింతలపూడి బ్యాంకులో చెల్లునట్లు రూ. 5వేల డిడి లేదా నగదు రూపంలో ధరావత్తు చెల్లించి జమ చేసిన తర్వాత వేలంపాటలో పాల్గొనుటకు అర్హులన్నారు. ఈనెల 22వ తేదీ సాయంత్రం లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ వివరాలకు9959666156 ఫోన్ నెంబర్ సంప్రదించవలసినదిగా కోరారు.

దళిత గిరిజన పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఏలూరు : దళిత, గిరిజన పాత్రికేయుల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరిం చాలని, ఎస్‌సి, ఎస్‌టి వర్కింగ్ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి ఆనంద్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి మూర్తిని అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజన పాత్రికేయులు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులతో పాటు, వృత్తిపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దళిత, గిరిజన పాత్రికేయులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరోనా బారిన పడి అనేకమంది చనిపోయారని అటువంటి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు జాలా బాలాజీ, ప్రధాన కార్యదర్శి దాసరి సుభాకరరావు, కమిటీ సభ్యులు పి. వెంకటనారాయణ, జి. రవికుమార్, బి. నరసింహరాజు, 20 మంది పాత్రికేయులు పాల్గొన్నారు.

సనపల ఔదార్యం శ్లాఘనీయం

విశాలాంధ్ర-ఉంగుటూరు : కైకరం జిల్లా ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సనపల రామకృష్ణ అమెరికాలో స్థిరపడి తాను చదివిన పాఠశాలల్లో విద్యా బోధనకి సాంకేతికతను చాలనే సంకల్పంతో కంప్యూటర్ లాజ్ డిజిటల్ తరగతు లను ఏర్పాటు చేయడం అభినందనీయమని శనివారం పలువురు వక్తలు కొనియాడారు. రూ. 20 లక్షల సొంత నిధులను సమకూర్చి, కీట్స్ సంస్థ ద్వారా 30 కంప్యూటర్లతో లాబ్, 5 డిజిటల్ తరగతుల ఏర్పాటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం టి.వి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. పాఠశాల పరామతిలో దాతలు, ప్రజా ప్రతినిధులు, స్థానికుల తాడ్పాటతో పలు అభివృద్ధి కార్య క్రమాలు జరగటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి జయలక్ష్మి, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, మానవత రీజినల్ చైర్మన్ పుప్పాల గోపి, కీట్స్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జి. అప్పారావు , కృష్ణారావు విష్ణుమూర్తి రామ్మోహన్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శానం లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మురళి, పేరెంట్సే కమిటీ మెంబర్లు కొనేవీర్ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణం

నగర కమిషనర్ షేక్ షాహిద్

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల కాలనీలో నాణ్యత ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణం జరుగుతుందని కమిషనర్ షాహిద్ తెలిపారు. స్థానిక పోణంగి ఇళ్ల కాలనీలో సంబంధిత అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ షాహిద్ మాట్లాడుతూ ప్రతి శనివారం ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై గృహ నిర్మాణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అన్ని ఇళ్ల కాలనీలో గృహ నిర్మాణాలు ప్రారంభించామన్నారు. పోనంగి కాలనీలో 7వేల గృహాలకు గాను వివిధ స్థాయిల్లో 5వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభం కాగానే బేస్మెంట్ స్థాయిలో ఎస్. హెచ్. జి ద్వారా ముందుగానే రూ.35 వేలు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఇసుక, సిమెంట్, ఐరన్ సబ్సిడీ రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. కాలనీలో అంతర్గత రహదారులు, నీటి సరఫరా, విద్యుత్ లైన్ల ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ నెలాఖరు నాటికి కాలనీలో స్లాబ్ స్థాయి నిర్మాణాలు పూర్తి చేసి డిసెంబర్ 21వ తేదీ కల్లా పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరగాలని కాంట్రాక్టర్లు, హౌసింగ్ అధికారులకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సోమశేఖర్, హౌసింగ్ డి.ఈ సుధారాణి, హౌసింగ్ ఏఈలు, కాంట్రాక్టర్లు, సచివాలయ సిబ్బంది,గృహలబ్ధిదారులు, పాల్గొన్నారు.

విద్యార్థుల హాస్టల్ సంక్షేమ పోరుబాట

విశాలాంధ్ర - ఏలూరు : పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ, గురుకుల హాస్టల్ లో మెస్ చార్జీలు పెంచాలని టిఎన్ఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు పి.మహేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టిడిపి జిల్లా ప్రధాన కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు ఏలూరు జిల్లా పరిధిలోని సంక్షేమ హాస్టళ్లను పరిశీలించి విద్యార్థులతో మమేకమవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనా లను పునర్నిర్మించాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలుగు విద్యార్థి సంక్షేమ హాస్టల్ లో పోరుబాట బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు వేగి వినాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అర్జ వెంకటరత్నం,జిల్లా అధికార ప్రతినిధి కొమ్మరెడి మణికంఠ, మారం సూర్య, గుంద్రు రత్నకుమార్, సర్వేశ్వరరావు, మెడకాయల రాజేష్, బొంటు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి

విశాలాంధ్ర - పాలకొల్లు: పట్టణంలో ఇందిరాగాంధీ 105 వ జయంతి ని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశానికి ప్రధానమంత్రిగా దేశానికి, పార్టీకి ఎనలేని సేవలు అందించారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనం వెంకట్రావు, పీసీసీ సభ్యులు షేక్ మహబూబ్ జానీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వర్ధనపు కాసు, హరికిరణ్, బెన్నీ పాల్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళా నేతల అరెస్టు అమానుషం

విశాలాంధ్ర-కైకలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడలో జగన్ రెడ్డి ప్రభుత్వం అసమర్ధతను ప్రశ్నించిన టీడీపీ దళిత మహిళా నేతలను అక్రమంగా అరెస్టు చేయటం జగన్ రెడ్డి దౌర్జన్యాలకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ విమర్శించారు. కృష్ణాజిల్లా మచిలీపట్టణం పార్లమెంట్ టిడిపి సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ అసిలేటి నిర్మల,మాదాల సునీత,బంటు రోజా, సునీతారాణి లను గుడివాడ పోలీస్ వారు అరెస్టు చెయ్యటం అమానుషమని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రజా సమస్యలపై మోసం చేసిన ముఖ్యమంత్రిని ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ప్రజలకు ఉంటుందని అన్నారు.అందుకు విరుద్ధంగా ప్రజా సమస్యలు పై,మీ అసమర్థతను ప్రశ్నించిన మహిళ నేతలు పై అక్రమ అరెస్టు సిగ్గుచేటన్నారు.వెంటనే పోలీసులు కేసులను ఉపసంహరించుకుని మహిళా నేతలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

విశాలాంధ్ర -నూజివీడు : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా కొత్తూరు లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు "సోషల్ మీడియా - యువతపై ప్రభావం" అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తూరు గ్రామ సర్పంచ్ మూడు శ్రీను మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు పెద్దలు సోషల్ మీడియాకి ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారు అని, ప్రతిరోజు సామాజిక మాధ్యమాలకు ఆకర్షితులు అవుతున్నారని, వీటివల్ల యువతకు బాలలకు మంచి కంటే చెడే ఎక్కువగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు యం. లక్ష్మిపతిరావు, యం. రజని కుమారి, సిహెచ్ అనితా కుమారి, సచివాలయ మహిళా పోలీస్ బిందు ప్రియా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై చర్చ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయం వద్ద గ్రంథ పాలకురాలు రాముడు ఆధ్వర్యంలో విద్యార్థులకు దిశ చట్టం, మహిళా సాధికారత చర్చా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పశ్చిమ డెల్టా బోర్డు చైర్మన్ గంజిమల దేవి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవడానికి దిశ చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్టు తెలిపాట. దిశ యాప్ ను ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సీనమ్మ, మహిళ పోలీసులు రాఘవి, దివ్య, అడ్వకేట్ సొలస హరిశాకుమారి, పాల్గొన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన 72 మంది విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మాంటిసోరి పాఠశాల

విశాలాంధ్ర- తణుకు : వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందిన మొట్ట మొదటి పాఠశాల గా మాంటిస్సోరి పాఠశాల నిలిచిందని పాఠశాల వ్యవస్థాపకులు అనపర్తి ప్రకాశరావు తెలిపారు. అక్టోబర్ 22 వ తేదీన పాఠశాలలో నిర్వహించిన దీపావళి సంబరాలలో భాగంగా 2,600 మంది విద్యార్థులు వివిధ ఆకృతులలో ఉన్న మట్టి ప్రమిధులకు రంగులతో డిజైన్లు వేసి వాటిని 20అడుగుల పొడవు 20 అడుగుల వెడల్పులో పాఠశాల చిహ్నంగా కమనీయ ఆకృతిగా అలంకరించి ప్రదర్శించిన కళాఖండమునుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో సంపాదించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రకాశరావు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇచ్చిన ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపికను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులను డైరెక్టర్ ప్రకాశరావు ప్రశంసించారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సామర్లకోట : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని వేట్లపాలెం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని గ్రంథాలయ అధికారి పి. విమలాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేట్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి. అనురాధ విచ్చేసి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. పుస్తక పఠనం వలన కలుగు ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రామలక్ష్మి, శ్రీదేవి, లక్ష్మీ, ఝాన్సీ లక్ష్మి, భాను పాల్గొన్నారు.

రాజోలులో : భారతదేశపు మొట్ట మొదటి ఏకైక మహిళ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతిని శనివారం రాజోలు మండలం కడలి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి స్థానిక గ్రామ సర్పంచ్ చొప్పల గుణ నాథ్, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ చిలకపాటి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణరాజు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల మన్ననలను పొంది ఉక్కు మహిళ ప్రధానిగా పేరుగాంచిన ఘనత ఆమెకు దక్కుతుందని గోపాలకృష్ణా రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చవ్వాకుల రాము, మలికిపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పారి శ్రీను, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పెచ్చెట్టి శివశంకర్, విత్తనాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీరమ్మ కుటుంబసభ్యులకు జనసేన పరామర్శ

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని గంగలకుర్రు గ్రామా నికి చెందిన శతాధిక వృద్ధురాలు వంగా వీరమ్మ (102) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వంగా వీరమ్మ కుమారులు రంగారావు, శ్రీనివాసరావు, మదన గోపాలరావులను జనసేన పార్టీ నాయకులు శనివారం పరామర్శించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వేంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, నాయకులు అరిగెల సూరిబాబు, వీరా రవి, మంచాల నోకేష్, నూకపేయి సూర్య చంద్రరావు, గంగుల అన్నవరం తదితరులు ఉన్నారు.

రక్తదానం, రొట్టెల పంపిణీ

విశాలాంధ్ర-చింతూరు : ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రక్తదానం, రోగులకు గర్భిణీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ , ఆలిండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ డైరెక్టర్ జయశాలి పిడి సుందర్ రావు జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రవి మహేంద్ర , జెడ్పీటీసీ మురళి , ఎంపీపీ అమల, వైస్ ఎంపీపీ చిన్ని, వైయస్సార్సీపీ మండల ప్రెసిడెంట్ వై. రామలింగ రెడ్డి, సురేష్, రాంబాబు, వీర్రాజు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ రవి మాట్లాడుతూ ఏసుక్రీస్తు చేసినటువంటి బోధనలే ఇటువంటి కార్యక్రమాలకు ప్రేరణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ బేతం రవి, చింతూరు యు. వీర్రాజు, జారే లక్ష్మణ్ రక్తదానం చేశారు.

మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు డిడిఓ పవర్స్ పట్ల ఏపీటీఎఫ్ హర్షం

విశాలాంధ్ర- తాళ్ళపూడి : ప్రభుత్వ ఉత్తర్వులు 180 ప్రకారం మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు డ్రాయింగ్ అండ్ డిస్ బర్సింగ్ అధికారాలు ఇచ్చినందులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డిడి రావు, ప్రత్తి సువర్ణ రాజులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఇప్పటి వరకు మునిసిపల్ కమిషనర్లకు పవర్స్ మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడం శుభపరిణామం. దీని వలన ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. జీతాలు, సెలవులు , ఇంక్రిమెంట్స్, మెడికల్ లీవులు, 6,12,18,24 సంవత్సరాల ఇంక్రిమెంట్స్, ఆఫ్ పే లీవ్స్, యి ఓ ఎల్ స్, కమ్యూటెడ్ లీవ్స్, ఎపిజిఎల్ఐ, జిఐస్ మెడికల్ రియింబర్స్‌మెంట్ మంజూరు చేయడం సులభతరం అవుతుంది అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో గల రాజమహేంద్రవరం, కొవ్వూరు, మరియు నిడదవోలు మునిసిపల్ ప్రధానోపాధ్యాయులకు ఎపిటీఎఫ్ పక్షాన అభినందనలు తెలి పారు.

నేటి నుండి బంగారు పాపమ్మ ఉత్సవాలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : అన్నదేవరపేట గ్రామస్తుల ఆరాధ్య దేవత , ఇలవేలుపు బంగారు పాపమ్మ ఉత్సవాలను ఈనెల 20 నుండి 24వ తేదీ వరకు జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అప్పలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, స్థానిక సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలుఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

సారా విక్రయిస్తున్న ఇరువురు అరెస్ట్

విశాలాంధ్ర - నూజివీడు : నూజివీడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, మురళీధర్ సిబ్బంది నూజివీడు మండలం సిద్దార్థ నగర్ తండా గ్రామం వద్ద శనివారం దాడులు నిర్వహించగా అదే తండా కు చెందిన అంగోతు శ్రీను అజ్మీరా తవారియా అనే ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. కిరాణా, పచారి జాగరీ వర్తకులందరు బెల్లం విక్రయించేటపుడు జాగ్రత్తగా ఉండాలని, వారు అమ్మే బెల్లాన్ని నాటు సారా తయారు చేయుటకు ఉపయోగిస్తారనే అనుమానం ఉంటే వారికి విక్రయించరాదని తెలియ చేసారు. నాటు సారా, అక్రమ మద్యం,బెల్లం అక్రమ విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే 9440902462 కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయ

విశాలాంధ్ర -చాట్రాయి : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఐకమత్యంగా పని చేయాలని ఏపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి కోరారు. శుక్రవారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంక నిర్మల అధ్యక్షతన ఎంపీడీవో ఎం.మురళీమోహన్ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేశిరెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ప్రతాప సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రస్థాయిలో తనకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారన్నారు. అందరం సమిష్టిగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పర్వతాపురం సర్పంచ్ మిద్దే శివాజీ మాట్లాడుతూ తమ గ్రామానికి 104వాహనం రావడంలేదని 115 మంది పైగా రోగులు వున్నారని వారందరిని బురుగు గూడెం రమ్మంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి మాట్లాడుతూ కోనేరు రంగారావు పదవీకాలంలో అంగన్వాడీ భవనం నిర్మాణం ప్రారంభించామని నేటికి పూర్తి కాకపోవటం పట్ల అభ్యంతరం తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ చెలికాని అనూష, తహశీల్దార్ విశ్వనాథరావు, డాక్టర్ ఆఫ్రినా సుల్తానా, మండల పరిషత్ ఉపాధ్యక్షులు జగన్మోహన్రావు, కొత్తగూడెం సర్పంచ్ చల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, పోలవరం సర్పంచ్ లక్ష్మి ,చాట్రాయి ఎంపీటీసీ ఎస్.శివకుమారి, చింతకుంట్ల వెంకటేశ్వరరావు, చీపురుగూడెం ఎంపీటీసీ మోరంపూడి రాణి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న సీఐ అంకబాబు

విశాలాంధ్ర -ఆగిరిపల్లి :శనివారం ఆగిరిపల్లి మండలం లో నెక్కలం గొల్లగూడెం ఈదర అడ్డరోడ్ శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానముకు నూజివీడు సీఐ అంకబాబు శనివారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేకమైన పూజలు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.

కాకినాడలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 19 శనివారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఉత్తర్వులు ప్రకారం కాకినాడ దిశ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సింగంపల్లి కనకదుర్గ విచ్చేసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు ,పాఠకులు పాల్గొన్నారు.

దేశానికి ఎనలేని సేవలు అందించిన ఇందిరాగాంధీ

విశాలాంధ్ర - మండపేట : భారతదేశానికి ఎనలేని సేవలు అందించింది భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఒక్కరేనని ఏఐసీసీ సభ్యుడు మండపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కామన ప్రభాకరరావు అన్నారు. ఇందిరాగాంధీ 105వ జయంతిని పురస్కరించుకుని కామన నేతృత్వంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ (రాజారత్న) సెంటర్, పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఇందిరా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందిరా ఆశయాలకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నూని మాచరరావు, సామంచి సుబ్రహ్మణ్యం, పిల్లి అప్పన్న, కొడవళ్ళ సుబ్బారావు, ముగ్గళ్ల శ్రీను, కుచ్చు బాబి, వల్లబదాసు చిన్న, మగ్గం జాకబ్ రాజు, పెద్దిరెడ్డి మురళీ కృష్ణ, కురుపూడి చిరంజీవి, వాసిరెడ్డి సత్తిరాజు, జువ్వల ఆదినారాయణ, కే రాంబాబు, ఎన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో: దివంగత మాజీప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి నులుకుర్తి వెంకటేశ్వరరావు, పీసీసీ సభ్యుడు ఆకుల వెంకటరమణ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి వెంకటేష్‌నాయుడు, తుమ్మలపల్లి వాసు, నవుదు గోవిందు, కామాడి కృష్ణారావు, తుమ్మలపల్లి వీరభద్రరావు, అనూష తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పెద్దాపురం ఎస్ఐ రావూరి మురళీమోహన్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కనకాల మహాలక్ష్మిలు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పెద్దాపురం పట్టణ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావూరి మురళి మోహన్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశా చట్టం పట్ల ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలన్నారు. దిశా చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడమే కాకుండా చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాహితీ ప్రవంతి జిల్లా అధ్యక్షులు జోష్యుల కృష్ణ బాబు, మిరియాల జయశ్రీ, సింగం బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రజలకు రక్షణ కరువు

విశాలాంధ్ర - అమలాపురం : జగన్ ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ కరువైనదని అన్యాయాన్ని,అక్రమణలను పెంచి పోషిస్తు న్నారని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు. శనివారం కామనగరువు గ్రామం నందు రాజలపూడి బులివెంకన్న నివాసం వద్ద మాటామంతి కార్యక్రమం జరిగింది. ఈ అన్నారు. పండగ వస్తే కావాల్సిన కిరాణా కిట్లు రేషన్ ఇచ్చేవారని ఇప్పుడవి లేవని, కాంపిటేటివ్ పరీక్షల ఫీజులు విపరీతంగా పెరిగిపోయాయని, దిశ చట్టం ద్వారా ఒరిగేదేమీ లేదని ఎటువంటి న్యాయం జరగడం లేదని, మద్యపాన నిషేదం అని చెప్పి మడమ తిప్పారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి విఎస్ఎస్ పూర్ణిమ, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనాకుమారి, అమలాపురం రూరల్ మహిళా అధ్యక్షురాలు యనమదల లక్ష్మి, పేరూరి విజయలక్ష్మి, గెద్దాడ సత్యవాణి రాజలపూడి భీముడు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి

విశాలాంధ్ర -భీమవరం: పురోభి వృద్ధిలో వందేళ్లుగా కష్టపడుతున్న భారత్ వైపు ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయని యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ప్రణాళికా బద్ధంగా అవకాశాలను అందిపుచ్చు కోవాలని బెంగళూరుకుచెందిన అర్ధ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ చైర్మన్ టి.ఎస్.హరి అన్నారు. శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 'విష్ణోత్సవ్-2కె22' కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డేలో ఐదవ బ్యాచ్ విద్యార్థినిలకు పట్టాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వచ్చే దశాబ్దం సాంకేతిక అవసరాలను గమనిస్తూ వాటిని పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు, వైస్ చైర్మన్ ఆర్.రవిచంద్రన్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు